నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 31, అక్టోబర్ 2023 పేజీలు: 04



# యశస్విని చేతిలో ఎర్రబెల్లికి ఓటమి తప్పదు

- పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ గెలుపు ఖాయం
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 30:

**యశస్విని చేతిలో ఎర్రబెల్లి** ఓటమి తప్పదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు.పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి పార్టీ టికెట్ పొంది తొలిసారి తొర్రూర్ కు వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి తో కలిసి తొర్రూర్ కు వచ్చిన యశస్విని రెడ్డికి బతుకమ్మలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ళు ఒగ్గడోలు మోతలతో ఘన స్వాగతం పలికారు.తొర్రూర్ శివారు పాల కేంద్రం నుంచి వరంగల్- ఖమ్మం జాతీయ రహదారిపై భారీ వాహన ర్యాలీ నిర్వహించారు.

### డీజే మోతలు, టపాసుల శబ్దాలతో దద్దరిల్లిన తొర్రూర్..

ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే మిగతా 2లో..







## దేవుల తండాలో ఎన్నికల శంఖారావం

- తెలంగాణాలో ప్రతి ఆడబిడ్డ పెళ్ళికి కాంగ్రెస్ 'తల్లి కానుక'..
- లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారగుంట వెంకటేష్ అక్టోబర్ 30:

అచ్చంపేట మండల పరిదిలోని దేవులతండలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్ని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 మంది గువ్వల బాలరాజు వైఖరి నచ్చక అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. దేవుళ్ళ తండాలో తిరుగుతూ కాంగ్రెస్ భరోసా మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. హస్తానికి ఐదు వేళ్లు, మిగతా 2లో..

## పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి జోరుగా వలసలు

### ఆహ్వానించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్) అక్టోబర్30:

**జిల్లాలోని పాలకుర్తి** నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. తాజాగా తొర్రూర్ మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెల్పుకొండ లింగయ్య, డొంక యాకయ్య, తొర్రూర్ మాజీ ఎంపీపీ గంపల శంకరయ్య అధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

**తొర్రూర్ ఆటో యూనియన్..:** తొర్రూర్ చెందిన ఆటో యూనియన్ నాయకులు మంగళపల్లి యాకయ్య, కుంటకొమ్ము నాగరాజు, ఖమ్మం పాటీ దినేష్, బానొత్ శ్రీను, గొల్లపల్లి నరేష్, బంధు వెంకటేష్, మంగళపల్లి సాగర్, ప్రభు, దయాకర్, శ్రీకాంత్, నల్లగురి రాంమూర్తి, సాయి, బిన్నీ, ఉపేందర్, మధు, అశోక్, సుధాకర్, గణేష్ తదితరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.అలాగే తొర్రూర్ మండలం చింతలపల్లి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.

**ఈదుల కుంట తండా, భోజ్యా తండాల్లో..:** ఈదుల కుంట తండా, భోజ్యా తండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎన్.రాములు, రామ్ చరణ్, భిక్షం, సంతోష్, యాకూబ్, నవీన్, సందీప్, సురేష్, మిగతా 2లో..





## యశస్విని చేతిలో ఎర్రబెల్లికి

# ఓటమి తప్పదు



(మొదటిపేజీ తరువాయి..)

గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో సరైన విద్యా వసతులు వైద్య వసతులు కరువయ్యాయని, గడిచిన 15 ఏళ్లలో దయాకర్ రావు చేసింది శూన్యమని, 30 సంవత్సరాల క్రితం నుండి తాను ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, గిరిజన తండాల దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని ఆమె అన్నారు. ప్రజలు తమ భవిష్యత్తును ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని, దయాకర్ రావు బెదిరింపులకు అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన పనిలేదని, అండగా ఉంటూ అందరినీ కాపాడుకుంటానని కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తున్నాడన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు గురి చేస్తున్న ఎర్రబెల్లిని ఈ ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో యశస్వినికి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆడబిడ్డను పాలకుర్తి నియోజకవర్గానికి అంకితం చేశానని... ఆ బిడ్డను ఆదరించాలని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తొలి అడుగు వేశానని, ఘన చరిత్ర కలిగిన పాలకుర్తి నుంచి పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఓటు వేసి గెలిపిస్తే ఐదేళ్లు తన మార్క్ చూపిస్తానని తెలిపారు. మంత్రి దయాకర్ రావును ఓడించడమే తన లక్ష్యమన్నారు. సేవ చేసే ఝాన్సీ రెడ్డి కుటుంబం నుండి వచ్చానని.. వెనకడుగు వేయబోనని తెలిపారు. కుట్రలు చేసి ఝాన్సీ రెడ్డిని ఇబ్బందులు పెట్టారని, దానికి ఎర్రబెల్లి మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మహిళా నాయకురాలు ఉష , స్రవంతి, మాలోతు సునిత, తదితరులు పాల్గొన్నారు.





## దేవుల తండాలో ఎన్నికల

# శంఖారావం

(మొదటిపేజీ తరువాయి..)

అధికారంలోకి రాగానే ప్రజలకు ఐదు మేళ్లు జరుగుతుందని ప్రజలకు వివరిస్తున్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఆడబిడ్డలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ రూ.8000, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామంటూ ఓటర్లకు చెబుతున్నారు. అచ్చంపేట ప్రజల సంతోషంగా వుండాలంటే మన స్థానికుడైనా డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజార్టీ గెలిపించి తీరాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు రూ.10వేలు విరాళంగా అందజేసిన రిటైర్డ్ టీచర్లు

**హనుమకొండ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబరు 30:** మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వివిధ వర్గాల నుంచి మద్దతు వెల్లువలా కొనసాగుతున్నది. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలకు మంత్రికి మద్దతు పలుకుతున్నారు. తాజాగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం పర్వతగిరి మండలానికి చెందిన పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి ఆ మొత్తాన్ని అందజేశారు. తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి

# జోరుగా వలసలు

(మొదటిపేజీ తరువాయి..)

సుధాకర్, రామ చంద్రు, బుజ్జి, విజయ్, లింగా, బిక్షం నరేష్, రమేష్, నాగేష్, బి.రమేష్, సూర్య, తేజ, వెంకన్న, దిలీప్, పన్య, వంశిలలిత, నెహ్రూ, రవి, ఆగా, రావుజ, రాజు తదితరులు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

**పాలకుర్తిలో..:** పాలకుర్తికి చెందిన కత్తుల భిక్షపతి అధ్వర్యంలో 15 మంది, ఎడవెల్లి అంజయ్య, కత్తుల సోమయ్యల అధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కొడకండ్ల మండలంలో..కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామం కాంగ్రెస్‌కు చెందిన పండుగ నారాయణ అధ్వర్యంలో 10 మంది ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు.

**దేవరుప్పులలో..:** దేవరుప్పులకు చెందిన కాంగ్రెస్ నాయకులు చింత భిక్షపతి, చింత మల్లయ్య, జోగు సంతోష్, జోగు ఎల్లయ్య, ఇంద్రమ్మ, గడ్డం స్వామి, జలగం యాదగిరి, బాకి ఉప్పలయ్య, ఉప్పల కొండయ్య, మల్లమ్మ, చింత పుల్లయ్య, జోగు యాదగిరి, సాయి ప్రకాశ్, యేసుబు, పాపిల్ల డానియల్ తదితరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దేవరుప్పుల మండల పెద్దతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ విఠల్, యువజన నాయకులు గుగులోత్ భాస్కర్ తదితరులు బీఆర్ఎస్ చేరారు.











# వంశీకృష్ణ గెలుపే మా లక్ష్యం

- అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- బాణాల గ్రామంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం
- కేసీఆర్ దోర మాయ మాటలు నమ్మొద్దు
- జిల్లా కాంగ్రెస్ నేత కుంద మల్లికార్జున్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 30:**

అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతామని, రానున్న ఎన్నికల్లో అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కుంద మల్లికార్జున్ అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల పరిధిలోని బాణాల గ్రామంలో ఆదివారం ఎస్సీ కాలనీలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, 6 గ్యారెంటీ కార్డ్స్ స్కీముల పథకం గురించి ఇంటి%శీ%టికి తిరిగుతు ప్రచారం చేసారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ దొర మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. టిఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలు ను మొసం చేసిందని విమర్శల అస్త్రం గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ, అన్ని వర్గాలకు న్యాయం కాంగ్రెస్ పార్టీకి మన మద్దతు తెలిపి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. మహిళలకు రూ. 2500 నగదు రూపంలో ఇస్తామని, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, రూ. 500 సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారు. రైతు బంద్ రూ.15000, కూలీలకు కుడా రూ.12000 ఇస్తామన్నారు. నిరుద్యోగులకు రూ.4000 భృతి, ఇందిరమ్మ ఇండ్లు 5 లక్షలు, ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షలు కాంగ్రెస్ పార్టీ ఇస్తాదని తెలిపారు. అంభేడ్కర్ అభయ హస్తం పథకం కింద ప్రతీ కుటుంబానికీ రూ.12 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణుని అచ్చంపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలతో వివరిస్తూ ముందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత ఏనుపోతుల కృష్ణ, చెన్నకేశవులు, మహేశ్, కొండలు స్థానిక నేతలు, యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు బీఆర్ఎస్..





**అమ్రాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 30**

బి ఆర్ ఎస్ పార్టీ అందించిన ఫలాలను గడప గడపకు పథకం ద్వారా సోమవారం అమ్రాబాద్ మండలంలోని దోమలపెంటలోని టిఆర్ఎస్ పార్టీ అచ్చంపేట అభ్యర్ధి డాక్టర్ గువ్వల బాలరాజ్ మద్దతుగా దండోరా కాలనీ లో ప్రచారం చేయడం జరిగిందని దోమల పెంట మాజీ డిప్యూటీ సర్పంచ్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ తిమ్మన్న మరియు శేఖర్, వెంకటయ్య ,బుచ్చయ్య, శ్రీరాములు, గోపాల్ లు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపునుకు నాంది అవుతుందని, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వెంకటయ్య, అమ్రా బాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ సైదులు అన్నారు. సోమవారం టిఆర్ఎస్ అభ్యర్ధి గువ్వల బాలరాజ్ మద్దతుగా అమ్రాబాద్ మండలంలోని వటవర్ల పల్లి, కుమ్మరోన్ పల్లి, దోమల పెంట గ్రామాలలో దండోరా కాలనీల లో ప్రచారం నిర్వహించారు. అచ్చంపేట ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడవసారి గువ్వల బాలరాజ్ గెలవడం ఖాయ మని పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా గువ్వల బాలరాజ్ అన్న గెలుపును ఎవరు ఆపలేరని సూచించారు. అచ్చంపేట ను గువ్వల బాలరాజ్, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ వైపు పరుగులు

- గులాబీ గూటికి చేరుకుంటున్న కాంగ్రెస్ నేతలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 30:**

ప్రతిరోజు నియోజకవర్గంలోని గ్రామాల వారీగా బిఆర్ఎస్ పార్టీ వైపు పరుగులు పెడుతూ పార్టీలో చేరుతున్నారు. లింగాల మండల పరిధిలోని మాడాపూర్ గ్రామానికి చెందిన 10మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గులాబీ జెండా వెంటనే ఉంటామంటూ సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వారికి కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. టిఆర్ఎస్ పార్టీ లో కొత్తగా చేరిన వారు మాట్లాడుతూ..... అచ్చంపేట లో మళ్ళీ గులాబీ జెండా ఎగుర వేసేందుకు తమ ముందున్న లక్ష్యమని గువ్వల బాలరాజును హ్యాట్రిక్ విజయంతో గేలిపిస్తామని ధీమా వ్యక్తంచేశారు. అనంతరం ఓ చాయ్ హెూటల్ వద్ద ప్రజలతో కలిసి ఎమ్మెల్యే గువ్వల చాయ్ త్రాగుతూ వారితో ముచ్చటించారు. సీఎం కేసీఆర్ అందజేస్తున్న సంక్షేమ పథకాల మేనిఫెస్టోను చూపిస్తూ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

## జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 30:** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.జడ్జి మాట్లాడుతూ.... చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు.అపరిచిత వ్యక్తులు, పరిచయస్తులు, సామాజిక మాధ్యమాల్లో మెసేజ్‌లు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే నిర్భయంగా డయల్ 100కు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు.మానవ అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక దాడులను నివారించాలని తెలిపారు. మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడమే న్యాయ సేవా సంస్థ లక్ష్యమన్నారు. 18 ఏళ్ల లోపు బాల బాలికలకు చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు.18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. చదువుకునే వయసులో సోషల్ మీడియా,సెల్ ఫోనుకు దూరంగా ఉండాలని సూచించారు.వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, స్టేటస్ లో పెట్టుకోవద్దని, వాటిని సైబర్ నేరగాళ్లు మార్ఫింగ్ చేసి వేధింపులకు గురి చేసే అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ నాగవాణి, ఎస్సై జగదీష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, న్యాయవాదులు లింగాల శ్రీనివాస్, గణపురం రామకృష్ణ, కృపావతి తదితరులున్నారు.

# ఈవీఎంలు, వివిప్యాట్ నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగా ఉండాలి





**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 30:**

ఈవీఎంలు వివి పాట్ నిర్వహణలపై సమగ్ర అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. ఐ డి ఓ సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికలలో పోలింగ్ కు వినియోగించే ఈవీఎంలు వివి పాట్లు నిర్వహణపై అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి సెక్టోరియల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... డోర్నకల్ నియోజకవర్గం లో 256 పోలింగ్ కేంద్రాలు 161 లోకేషన్లలో మహబూబాబాద్ నియోజకవర్గం లోని 283 పోలింగ్ కేంద్రాలు 187 లొకేషన్ లలో ఉన్నట్లు తెలియజేశారు ఆయా పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటల నుండి 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరగనున్నందున ఉదయం 7 గంటలకు ముందుగా 90 నిమిషముల కాలపరిమితి అనగా ఉదయం 5:30 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు నిర్వహించే మాక్ పోల్ పై శిక్షణ పొందాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు మరుగుదొడ్ల సౌకర్యాలు తప్పనిసరిగా కల్పిస్తామన్నారు అదనపు సామాగ్రి ఏర్పాటు చేయిస్తామన్నారు.బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి పాట్ల పై ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. సెక్టోరియల్ అధికారుల పరిధిలో 6 నుండి 7 వరకు పోలింగ్ కేంద్రాలు ఉంటాయని సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ జరుగుతుందని అదేవిధంగా పోలింగ్ కేంద్రం బయట గేటు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు.అనంతరం శిక్షణ అధికారులచే స్వయంగా సెక్టోరియల్ అధికారులకు ఈవీఎం మిషన్లు వివి పాట్లు పై తర్ఫీదునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నాం

**మహబూబాబాద్,(నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 30:**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఉన్నతాధికారులకు నివేదించారు.ఐ.డి. ఓ.సి.లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ,సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్,అదనపు కలెక్టర్ డేవిడ్, రిటర్నింగ్ అధికారులతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి శశాంక వివరిస్తూ... ఎన్నికల సిబ్బందికి విదులు కేటాయించడం జరిగిందని, సప్లిమెంటరీ ఓటర్ల నివేదిక కొరకు ఆరు ఏడు ఎనిమిది ఫారాల పరిశీలన సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తామని సువిధ అనుమతులను త్వరితగతిన ఇస్తున్నామన్నారు. అనుమతులు ఆన్లైన్ ద్వారా పొందేందుకు పార్టీ ప్రతినిధులను ప్రోత్సహిస్తున్నామన్నారు.పోస్టల్ బ్యాలెట్ ల పంపిణీకై అధికారులను సన్నద్ధం చేస్తున్నామన్నారు.ఎపిక్ కార్డులను ఓటర్లకు సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ..నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజిల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.రాజకీయ పార్టీలకు , అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు.ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలన్నారు.ఈ వీడియో సమావేశంలో రిటర్నింగ్ అధికారులు పోలీస్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)అక్టోబరు 30:**



గ్రామీణ క్రీడలతో పాటు క్రికెట్ వంటి అంతర్జాతీయ క్రీడల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ వచ్చాకే క్రీడలకు సైతం మంచి గుర్తింపు గౌరవం దక్కాయని మన క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని ఆయన చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలం కంటాయపాలెం గ్రామంలో వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొబ్బరికాయ కొట్టి, క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. అలాగే బ్యాట్ పట్టి బంతులను బాది, క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుధ్యా నికి మాత్రమే కాక కెరీర్ గా ఎంచుకున్న వాళ్లకి అద్భుతమైన భవిష్యత్తును కలిగిస్తున్నాయని అన్నారు. ఇందుకు ఉదాహరణగా క్రికెట్ క్రీడలు, క్రీడాకారులను తీసుకోవాలని మంత్రి చెప్పారు. క్రికెట్ క్రీడా అంతర్జాతీయంగా క్రేజీని సంపాదించుకుందని ఈ క్రీడలో రాణించిన వారికి ఆర్థికంగా పేరు ప్రఖ్యాతలు కూడా లభిస్తున్నాయని మంత్రి అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి మంచి అవకాశాలు కలిగిస్తాయని ఇలా ఈ క్రీడల్లో ఆడుతున్న వాళ్లు భవిష్యత్తులో జాతీయస్థాయిలో గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆ గ్రామ ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు వేయాలి

- డీఎస్పీ వెంకటేశ్వర బాబు
- తొర్రూర్‌లో కేంద్ర బలగాల కవాతు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 30:**

ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వర బాబు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పట్టణ కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి.డీఎస్పీ వెంకటేశ్వర బాబు పర్యవేక్షణలో సీఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఖమ్మం –వరంగల్ జాతీయ రహదారిపై కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి.డీఎస్పీ మాట్లాడుతూ...ఎన్నికల్లో నేరాల నివారణకు,అందరూ శాంతియుతంగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా ఇచ్చేందుకు కేంద్ర బలగాల కవాతు నిర్వహించినట్లు తెలిపారు.స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అండగా ఉంటారని అన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకే పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దని సూచించారు.ఈ కవాతులో ఎస్సైలు రాంజీ నాయక్, అరుణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

